## రేపు తిరుమల ఆలయం మూసివేత



3


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

తిరుపతి నెల్లూరు

శనివారం 28 అక్టోబర్ 2023 పేజీలు : 6






# ప్రభుత్వానిది ధనబలం.. తమది ప్రజాబలం

## కన్నతల్లి లాంటిది తెలుగుదేశం పార్టీ

- వచ్చే కురుక్షేత్ర సంగ్రామంలో టీడీపీ, జనసేన కూటమి విజయం తథ్యం
- రాష్ట్రంలో అరాచక పాలన రాజ్యమేలుతోంది
- వ్యవస్థలను మేనేజ్ చేసి చంద్రబాబును జైల్లో పెట్టారు
- మంచి ఎప్పటికైనా నిలుస్తుంది..నిజం తప్పక గెలుస్తుంది
- అరాచకాల్లో ఏపీ టాప్
- "నిజం గెలవాలి" యాత్రలో నారా భువనేశ్వరి
- కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత
- సభల్లో అలవోకగా ప్రసంగిస్తున్న నారా భువనేశ్వరి.
- మహిళలను ఆకట్టుకుంటున్నారంటూ ప్రశంసలు
- మంచి ఎప్పటికైనా నిలుస్తుంది.- నిజం తప్పక గెలుస్తుంది
- ప్రజల ఆదరణ, కురిపించే ప్రేమ ఎంతో ధైర్యాన్నిస్తుంది
- నారా భువనేశ్వరి

2



మేమంతా జైలుకు పోయినా సరే మీ స్వేచ్ఛ కోసం తల్లిలాంటి తెలుగుదేశం పార్టీని గెలిపించుకోండి..." అంటూ నారా చంద్రబాబు సతీమణి భువనేశ్వరి వేదికపై నుంచి నినదిస్తుంటే.. సభకు హాజరైన నేరుగా హృదయాన్ని తాకినట్టున్నాయి. మొదటి సభలోనే స్పష్టమైన భావవ్యక్తీకరణతో మహిళలను ఆకట్టుకున్నారు. అసభ్య పదజాలం లేదు. అనుచిత వ్యాఖ్యలు లేవు. అక్షరాల కోసం తడుముకోవడం లేదు. బహుశా ఆమే టీడీపీ, జనసేన కూటమికి మహిళా స్టార్ క్యాంపెయినర్ అయినా ఆశ్చర్యపోనక్క రేదంటూ రాజకీయ వర్గాల నుంచి ప్రశంసలు వెల్లువెతున్నాయి.టీడీపీ అధినేత, మాజీ సీఎం నారా చంద్రబాబు అరెస్ట్ తర్వాత ఏపీలో పరిస్థితులు ఎలా మారిపోయాయో ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. నిత్యం ప్రజల కోసం.. ప్రజా సంక్షేమం గురించే ఆలోచించే విజనరీ నాయకుడిని అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని జీర్ణించుకోలేక వందలాది గుండెలు ఆగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని కేసులు పెట్టిన బెదిరేది లేదని భువనేశ్వరి స్పష్టం చేశారు. 2024లో జరిగే కురుక్షేత్ర సంగ్రామంలో టీడీపీ- జనసేన విజయం తథ్యమన్నారు. పేదలకు పండుగ కానుకలు ఇవ్వడం, అన్నా క్యాంటీన్ ద్వారా పేదల కడుపు నింపడం చంద్రబాబు చేసిన తప్పా అని ప్రశ్నించారు. నాడు మనరాష్ట్రం అభివృద్ధిలో నెంబర్ వన్ అయితే.. నేడు అవినీతి, దోపిడీలో నంబర్ వన్ అని విమర్శించారు. 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు శ్రీకాళహస్తిలో శుక్రవారం నిర్వహించిన బహిరంగ సభలో వేలాదిగా పాల్గొన్నారు.

తిరుపతి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్)



# నన్ను చంపేందుకు... కుట్ర జరుగుతోంది

2

- ఏసీబీ కోర్టుకు చంద్రబాబు లేఖ
- పోలీసులకు తెలిపినా పట్టించుకోలేదు
- అంతమొందించేందుకు కుట్ర జరుగుతోందని ఏసీబీ జడ్జికి లెటర్
- నన్ను కలిసిన వారి ఫొటోలు తీస్తున్నారు
- జైలులోకి గంజాయి ప్యాకెట్లు వస్తున్నాయి
- విజయవాడ ఏసీబీ జడ్జికి చంద్రబాబు లేఖ

## అక్రమ మైనింగ్ తరలింపుపై....

# అనిల్ మాటలు వాస్తవం కాదా?



- వైసీపీ దుర్మార్గపు చర్యలకు పాల్పడుతుంది
- వ్యవస్థలను నాశనం చేసిన జగన్ ప్రభుత్వం
- నెల్లూరులో యథేచ్ఛగా మాఫియా జోరు
- ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి

**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** సైదాపురం మండలంలో వైసీపీ నాయకులు అక్రమ మైనింగ్‌ను తరలిస్తున్నారని స్వయంగా నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ అనడం వాస్తవం కాదా అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ఆనం రామనారాయణరెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం నాడు ఆనం నివాసంలో మీడియాతో మాట్లాడుతూ.."వైసీపీ ప్రభుత్వం దుర్మార్గపు చర్యలకు పాల్పడుతుంది. పెళ్లి కార్యక్రమానికి

..మిగతా 2 లో

ప్రజాప్రశ్న శనివారం 28 అక్టోబర్ 2023

# ప్రభుత్వానిది ధనబలం.. తమది ప్రజాబలం



**తిరుపతి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** మూడో రోజు పర్యటనలో భాగంగా రేణిగుంట మండలం ఎర్రంరెడ్డి పాలెంలో సూరా మునిరత్నం.. ఏర్పేడు మండలం మునగాలపాలెంలో వసంతమ్మ కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించి ఓదార్చారు. టీడీపీ తరపున ఒక్కో కుటుంబానికి రూ.3లక్షల చెక్కును ఆమె అందించారు.చంద్రబాబు అరెస్ట్ ను ఖండిస్తూ ఆయన సతీమణి నారా భువనేశ్వరి 'నిజం గెలవాలి' పేరిట యాత్ర చేస్తున్న సంగతి తెలిసిందే. నేడు మూడో రోజు కు ఈ యాత్ర చేరుకుంది. గురువారం తిరుపతి, శ్రీకాళహస్తిలో యాత్ర కొనసాగింది. చంద్రబాబు అక్రమ అరెస్టు కారణంగా ఆవేదనతో మృతి చెందిన కుటుంబాలను ఆమె పరామర్శిస్తు న్నారు. నిజం గెలవాలి' కార్యక్రమంతో నారా భువనేశ్వరి తిరుపతి జిల్లా నుంచి యాత్ర ప్రారంభించారు. చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక ప్రాణాలు . కోల్పోయిన కుటుంబాలను ఓదార్పుతూ ఆమె యాత్ర కొనసాగు, తోంది. జాతీయ, రాష్ట్ర రాజకీయాలను ఆమె మాట్లాడడం లేదు.. ఆగ్రహంతో ఊగిపోతూ ప్రసంగాలు చేయడం లేదు. కేవలం చంద్ర బాబును అక్రమంగా అరెస్టు చేసి జైలులో పెట్టారనే ఒకే ఒక్క అంశంపైనే ఎక్కువగా దృష్టి పెడుతున్నారు. ప్రభుత్వ రాజకీయ కక్షతో తమ కుటుంబాన్ని టార్గెట్ చేస్తున్నట్లు చెబుతు న్నారు. ప్రధానంగా భువనేశ్వరి మాట తీరు మహిళలను బాగా ఆక ట్టుకుంటోంది. వారిని భావోద్వేగాలకు గురి చేస్తోంది.

## కన్నతల్లిలాంటివి టీడీపీ.

భువనేశ్వరి ప్రసంగంలో చంద్రబాబు మహిళలకు ప్రకటించిన పథకాలు "గురించి వెల్లడిస్తున్నారు. ఇటీవల మేనిఫెస్టో లో పెట్టిన అంశాలను ప్రస్తావిస్తున్నారు. టీడీపీ. నేతలు రోడ్డెక్కితే ఎక్కడి కక్కడ పోలీసులు అడ్డు: కుంటున్నారు. దీనిపై భువనేశ్వరి చాలా సూటిగా స్పందిస్తున్నారు. "మా కుటుంబ మేమంతా జైలుకె ళ్లినా సరే, తెలుగు దేశం పార్టీ మీ కన్నతల్లి లాంటిది, గెలిపించుకోవాల్సిన బాధ్యత మీమీదే ఉంది. స్వేచ్ఛ కోసం పోరాడండి. మీ హక్కుల కోసం పోరాడండి !" అంటూ పార్టీశ్రేణులకు పిలుపునిస్తున్నారు.

## ప్రసంగం తీరుపై ప్రశంసలు..

ప్రస్తుతం టీడీపీ, జనసేన, వైసీపీలో మహిళ లను ఆకట్టుకునే క్యాంపెయి నర్లు అంతగాలేరు. ఏదైనా విషయాన్ని సరైన భాషతో ప్రజెం టేషన్ ఇవ్వ గలిగిన సత్తా ఉన్నోళ్ళు అరుదే అని చెప్పుకోవాలి. టీడీపీ, జనసేన కూటమి నుంచి భువనేశ్వరి మహిళల హృదయాల్లోకి దూసుకెళ్లగలిగిన స్టార్ క్యాంపెయినర్ అయ్యే అవశాశముందని రాజకీయ వర్గాల నుంచి వినిపిస్తోంది. యాత్ర ఆరంభంలోనే భువనేశ్వరి తడుముకోకుండా ప్రసంగించిన తీరు అద్భుతంగా ఉందని టీడీపీ వర్గాలు అంటు న్నాయి. చంద్రబాబు జైలు నుంచి వచ్చిన తర్వాత ఎన్నికల ప్రచారానికి భువనేశ్వరి. సేవలను పూర్తిగా వినియోగించుకుంటే టీడీపీ తిరుగులేని విజయాన్ని కైవసం చేసుకుంటుం దాని తమ్ముళ్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ఈ సందర్భంగా మహిళలతో సమావేశమవుతూ.

వారు అడిగిన ప్రశ్నలకు సమాదానాలు చెపుతూ వస్తున్నారు.మూడో రోజు



పర్యటనలో భాగంగా రేణిగుంట మండలం ఎర్రంరెడ్డిపాలెంలో సూరా మునిరత్నం.. ఏర్పేడు మండలం మునగాలపాలెంలో వసంతమ్మ కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించి ఓదార్చారు. టీడీపీ తరపున ఒక్కో కుటుంబానికి రూ.3లక్షల చెక్కును ఆమె అందించారు. చంద్రబాబు అరెస్టతో మనస్తాపానికి గురై మరణించిన పార్టీ కార్యకర్తలు, అభిమానుల కుటుంబాలను భువనేశ్వరి పరామర్శిస్తున్నారు.ఈ క్రమంలో తన ట్విట్టర్ వేదికగా..ఈ కార్యక్రమానికి ప్రజల నుండి వస్తున్న ఆదరణ గురించి చెప్పుకొచ్చింది. చంద్రబాబు చొరవతో టీసీఎల్ కంపెనీ ఏర్పాటు అయ్యిందని తెలిసి గర్వపడుతున్నాని.. నిజం గెలవాలి కార్యక్రమానికి జనం చూపుతున్న ఆదరణ, కురిపించే ప్రేమ ఈ కష్ట సమయంలో తమకు ఎంతో ఊరటనిస్తోందన్నారు. వారిచ్చే మద్దతు ఎంతో ధైర్యాన్నిస్తోందని అన్నారు. తనను కలిసిన ప్రజలు చంద్రబాబు పాలనలో జరిగిన మంచి గురించి, నేటి రాక్షస పాలనలో పడుతున్న ఇబ్బందుల గురించి వివరించారని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వేలాది మందికి ఉపాధి కల్పించిన టీసీఎల్ సంస్థ ప్రతినిధులు కలిసి చంద్రబాబు చొరవతో ఈ సంస్థ ఏర్పాటు అయిందని చెప్పినప్పుడు ఎంతో గర్వపడ్డానన్నారు. ఇవన్నీ చూశాక మంచి ఎప్పటికైనా నిలుస్తుందని.. నిజం తప్పక గెలుస్తుందని మరింత దృఢంగా చెప్పగలుగుతున్నాను ' అని భువనేశ్వరి ట్వీట్ చేశారు.

# అక్రమ మైనింగ్‌పై అనిల్ మాటలు వాస్తవం కాదా..?

**(మొదటిపేజీ తరువాయి)**

వెళ్తున్న తనను మా ఇంటి వద్ద పోలీసులు నన్ను ఆపి అరెస్ట్ అరెస్టు చేయడం సిగ్గుచేటు. ఈ అక్రమ మైనింగ్ వ్యవహారంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ స్థానిక మంత్రికి సహకరిస్తున్నారు అనడం వాస్తవం కాదా. జగన్‌రెడ్డి ప్రభుత్వం వ్యవస్థలను నిర్వీర్యం చేసింది. మద్యం వ్యాపారం లో 30 వేల కోట్ల రూపాయలు అక్రమ సంపాదన జరిగిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి చెప్పడం వాస్తవం కాదా..? సజ్జల రామకృష్ణారెడ్డి. విజయ్ సాయిరెడ్డి ఆదేశాల మేరకే సిలికా మాఫియా , మైనింగ్ మాఫియా, ఇసుక మాఫియా వంటివి జిల్లాలో యథేచ్ఛగా జరుగుతున్నాయి. 16 మాసాలు జైల్లో ఉన్న విజయ్ సాయిరెడ్డి కూడా మాకు నీతులు వల్లిస్తున్నారు. సైకో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అక్రమ సంపాదనలపై కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.. జగన్మోహన్‌రెడ్డి ఆస్తులను కేంద్రం జప్తు చేయాలని ఆనం అన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పాశం అంటే అధికార పక్షానికి భయం

### మహాజన సైన్యం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లసిరి నాగార్జున



**చిట్టమూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటాలు కొనసాగిస్తున్న ప్రజా నాయకుడు,గూడూరు మాజీ శాసనసభ్యులు,తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ పాశం సునీల్ కుమార్ హౌస్ అరెస్ట్ రాజ్యాంగ విరుద్ధమని ఎస్సీ సెల్ గూడూరు నియోజకవర్గ అధికార ప్రతినిధి,మహాజన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు ఎల్లశిరి నాగార్జున విమర్శించారు.శుక్రవారం సోమిరెడ్డి అధ్యక్షతన సైదాపురం క్వార్ట్జ్ అక్రమాలపై పర్యటన సందర్భంగా సునీల్ ను గూడూరులోని తన నివాసం వద్ద హౌస్ అరెస్ట్ చేయడాన్ని ఖండించారు.ప్రజా వ్యతిరేక విధానాలు, సమస్యలపై పోరాడుతున్న పాశం సునీల్ ను నిర్బంధించడం, పోలీసులను అడ్డుపెట్టుకొని వైకాపా అరాచకాలకు పాల్పడడం హేయమైనా చర్యగా ఓ ప్రకటనలో తెలియజేశారు. ఎన్ని అవాంతరాలు, నిర్బంధాలు కొనసాగించినా ప్రజా పోరాటాలను కొనసాగిస్తామన్నారు.

# నన్ను చంపేందుకు కుట్ర జరుగుతోంది

**రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో తన భద్రత, ఆరోగ్యంపై అనుమానాలు ఉన్నాయని టీడీపీ అధినేత చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. జైలులో తనను అంతమొందించేందుకు వామపక్ష తీవ్రవాదులు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు జైలు నుంచి ఈనెల 25న చంద్రబాబు మూడు పేజీల లేఖను విజయవాడ ఏసీబీ జడ్జికి లేఖ రాశారు. జైలు అధికారుల ద్వారా ఆ లేఖను న్యాయమూర్తికి అందజేశారు. తాను జైల్లోకి వచ్చినప్పుడు అనధికారికంగా వీడియోలు, ఫొటోలు చిత్రీకరించారని ఆరోపించారు. వాటిని కావాలనే పోలీసులు స్వయంగా లీక్ చేశారని లేఖలో పేర్కొన్నారు. తన రెప్యుటేషన్ ను దెబ్బ తీసేందుకు ఈ తరహా వీడియోలు చిత్రీకరించి రిలీజ్ చేశారని ఆరోపించారు. ఈ కుట్రపై తూర్పుగోదావరి జిల్లా ఎస్పీకి లేఖ వచ్చిందని, పోలీసు అధికారులు ఇప్పటి వరకు విచారణ చేపట్టడం లేదని జడ్జికి వివరించారు. జైలులో పెన్ కెమెరాతో డ్రగ్స్ కేసు. నిందితుడు తిరుగుతున్నాడని, ఆ ఖైదీ జైలు లోపల ఫొటోలు తీస్తున్నాడని చంద్రబాబు లేఖలో ఆరోపించారు. ఈనెల 6న జైలు: మెయిన్ గేట్ మీదుగా డ్రోన్ ఎగురవేసి తన కదలికలు తెలుసుకుంటున్నారని. ములాఖత్లో నన్ను కలిశాక వారి ఫొటోల కోసం డ్రోన్ వాడుతున్నారని విమర్శించారు. తనతోపాటు కుటుంబసభ్యులకు కూడా. ప్రమాదం పొంచిఉందన్నారు. జైలుపై డ్రోన్ ఎగురవేసింది వైసీపీ పనేనని, ఈ విషయంపై పోలీసులు చర్యలు తీసుకోలేదని వివరించారు. డ్రోన్ ఘటన ప్రధాన సూత్రధారి ఎవరో గుర్తించలేకపోయా రన్నారు. ఇది జైలు అధికారులు నిస్సహా యతకు నిదర్శనమని మండిపడ్డారు. 'కొందరు గంజాయి ప్యాకెట్లు జైల్లోకి విసిరారు. ఖైదీలు వాటిని పట్టుకున్నారు. జైలో మొత్తం 2,200 మంది ఖైదీలు ఉన్నారు. వారిలో 750 మంది డ్రగ్స్ కేసు నిందితులు. కొంతమంది వల్ల నా భద్రతకు తీవ్ర ముప్పు పొంచిఉంది. బెడ్ ప్లస్ కేటగిరీ రక్షణలో ఉన్న నాభద్రతకుంది తీవ్రమైన ముప్పు " అని లేఖలో చంద్రబాబు పేర్కొన్నారు.**

**తిరుపతి బ్యూరో (ప్రతినిధి ప్రశ్న) :** ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష నేత చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఏసీబీ కోర్టు జడ్జికి లేఖ రాశారు. తనను అంతం చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే తన భద్రత, ఆరోగ్యంపై చంద్రబాబు అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ నెల 25న రాసిన మూడు పేజీల లేఖను జైలు అధికారుల ద్వారా జడ్జికి పంపారు.తాను జైలుకు వచ్చినప్పుడు అనధికారికంగా వీడియోలు, ఫొటోలు తీశారన్న తెలుగుదేశం అధినేత, తన ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు ఆ తరహా వీడియో ఫుటేజ్ రిలీజ్ చేశారన్నారు.తనను అంతమొందించేందుకు వామపక్ష తీవ్రవాదులు కుట్రలు చేస్తున్నారని, ఈ మేరకు తూర్పు గోదావరి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కు లేఖ కూడా వచ్చిందన్నారు.నాతో పాటు నా కుటుంబీకుల భద్రతకు తీవ్ర ముప్పు : చంద్రబాబుఅయితే ఇప్పటికీ ఆ లేఖపై పోలీసులు ఎటువంటి విచారణ చేపట్టలేదన్నారు. కొంతమంది ఖైదీలతోనూ తన భద్రతకు తీవ్ర ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికే జైళ్ల శాఖల్లో, ఖైదీల బ్యారక్ లల్లో అనేక దారుణాలు జరుగుతున్నాయన్నారు. కొందరు దుర్మార్గులు జైలులోకి గంజాయి ప్యాకెట్లు విసిరారని, తోటలో ఉన్న కొంతమంది ఖైదీలు గంజాయిని పట్టుకున్నారన్నారు. ఖైదీల్లో 750 మంది తీవ్ర నేరాలకు పాల్పడినవారు ఉన్నారన్న బాబు, కొందరు ఖైదీల కారణంగా తన సెక్యూరిటీకి ముప్పు పొంచి ఉందన్నారు.మరోవైపు ఈనెల 6న జైలు ప్రధాన ద్వారం మీదుగా ఎవరో డ్రోన్ ఎగురవేశారని, ఇదే క్రమంలో ములాఖత్‌లో భాగంగా తనను కలిసిన కుటుంబీకుల ఫోటోలను సైతం డ్రోన్ సాయంతో చిత్రీకరించారన్నారు.



ప్రజాప్రశ్న శనివారం 28 అక్టోబర్ 2023

# రేపు తిరుమల ఆలయం మూసివేత

- సాయంత్రం 5గంటలకు టీటీడీ అనుబంధ ఆలయాలూ మూత
- పాక్షిక చంద్రగ్రహణం కారణంగా నిర్ణయం

**తిరుమల ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** పాక్షిక చంద్రగ్రహణం కారణంగా శనివారం తిరుమలలోని శ్రీవారి ఆలయంతోపాటు టీటీడీ అనుబంధ ఆలయాలను మూసివేస్తారు. తిరిగి మరుసటిరోజైన ఆదివారం ఉదయం ఆలయాల తలుపులు తెరుస్తారు. ఆదివారం అర్ధరాత్రి దాటాక 1.05 నుంచి 2.22 గంటల వరకు ఈ పాక్షిక చంద్రగ్రహణం ఉంటుంది. గ్రహణ సమయానికి 6 గంటలు ముందుగా శ్రీవారి ఆలయ తలుపులు మూసివేయడం ఆనవాయితీ. తిరుమల శ్రీవారి ఆలయంతోపాటు తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో శనివారం సాయంత్రం 5 గంటలకు తలుపులు మూసివేస్తారు. తిరిగి ఆదివారం తెల్లవారుజామున 4.30 గంటలకు తలుపులు తెరుస్తారు. శుద్ధి అనంతరం ఉదయం 7 గంటల నుంచి భక్తులకు సర్వదర్శనం కల్పిస్తారు. తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామి, శ్రీ కోదండ రామస్వామి, శ్రీనివాస మంగాపురంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో శనివారం రాత్రి 7 గంటలకు తలుపులు మూసివేసి, తెల్లవారుజామున 4.30 గంటలకు తెరిచి, శుద్ధి అనంతరం భక్తులకు సర్వదర్శనం కల్పిస్తారు. గ్రహణం కారణంగా శ్రీ కోదండ రామస్వామివారి ఆలయంలో పౌర్ణమి అష్టోత్తర శతకలశాభిషేకం, శ్రీనివాస మంగాపురంలో పౌర్ణమి గరుడ సేవ రద్దయ్యాయి. తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామి ఆలయంలో శనివారం అన్నాభిషేకం జరుగుతుంది. గ్రహణం కారణంగా సాయంత్రం 6.45 గంటలకు ఆలయ తలుపులు మూసివేసి, మరునాడు ఉదయం 4 గంటలకు తలుపులు తెరిచి శుద్ధి అనంతరం భక్తులకు సర్వదర్శనం కల్పిస్తారు.

# నారా భువనేశ్వరికి టి సి ఎల్ సంస్థ ప్రతినిధుల సంఘీభావం

**తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి చేపట్టిన 'నిజం గెలవాలి' బస్సుయాత్రకు ప్రజాస్పందన వెల్లువెత్తుంది.**

**తిరుపతి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి చేపట్టిన 'నిజం గెలవాలి' బస్సుయాత్రకు ప్రజాస్పందన వెల్లువెత్తుంది. ప్రజలు తరలివచ్చి భువనేశ్వరికి సంఘీభావం ప్రకటిస్తున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మూడోరోజు నిజం గెలవాలి బస్సు యాత్ర కొనసాగుతుంది. అయితే వికృతమాల గ్రామంలో టిసిఎల్ సంస్థ ప్రతినిధులు నారా భువనేశ్వరిని కలిసి తమ సంఘీభావం తెలిపారు. చంద్రబాబు నాయుడు అరెస్టుతో మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించెందుకు వెళ్తున్న సమయంలో టీసీఎల్ సంస్థ ప్రతినిధులు భువనేశ్వరిని కలిశారు. సంస్థకు చెందిన జాసన్, అమరేంద్ర, సురేష్ రెడ్డి తమ పరిశ్రమ మీదుగా వెళ్తున్న భువనేశ్వరిని కలిసి తమ సంఘీభావం ప్రకటించారు. చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో టీసీఎల్ సంస్థ ఇక్కడ ఏర్పాటు అయిందని భువనేశ్వరికి తెలియజేశారు. ఈ సందర్భం గా సంస్థకు సంబంధించిన ఉత్పత్తులు, ఉద్యోగుల సంఖ్యపై భువనేశ్వరి సంస్థ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. టీడీపీ హయాంలో రూ.3,500 కోట్ల పెట్టుబడితో ఈ పరిశ్రమ ఇక్కడ ఏర్పాటు అయిందని... టీసీఎల్ పరిశ్రమ ఈ ప్రాంతానికి రావడం ద్వారా 1500 మందికి ఉద్యోగాలు లభించాయని ప్రతినిధులు భువనేశ్వరికి వివరించారు. పరోక్షంగా వేలాది మంది ఉపాధి పొందుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కంపెనీ ముందు భువనేశ్వరి తో ఉద్యోగులు, ఆ సంస్థ ప్రతినిధులు ఫోటో దిగారు. వేల మందికి ఉపాధి కల్పించే పెద్ద సంస్థ ఈ ప్రాంతం లో ఏర్పాటు కావడం పై భువనేశ్వరి సంతోషం వ్యక్తం చేశారు.



# గోపీనాథ్ కు వైసీపీ టికెట్ ఎవరిచ్చారు...?

- తప్పుడు ప్రచారాలు తగదు
- పాలూరు దశరధరామిరెడ్డి



**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** సూళ్లూరుపేట నియోజకవర్గ వైసిపి టికెట్ తనకే ఖాయం అయ్యిందని చెప్పుకుంటూ తప్పుడు ప్రచారం చేస్తున్న డాక్టర్ గోపీనాథ్ కు టికెట్ ఎవరిచ్చారో తెలపాలని,తప్పుడు ప్రచారాలు చేస్తూ,నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలను అయోమయానికి గురి చేయడం సరైన పద్ధతి కాదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి,రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ పాలూరు దశరథ రామిరెడ్డి అన్నారు.శుక్రవారం నాయుడుపేట ఆర్ అండ్ బి అతిథి గృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.పార్టీ నాయకులు,కార్యకర్తలను అయోమయానికి గురిచేస్తూ తానే అభ్యర్థిగా ప్రకటించుకుని ప్రచారం చేసుకుంటున్న గోపీనాథ్ పై సీఎం జగన్మోహన్ రెడ్డికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ,పీఆర్పీ పార్టీల టికెట్ల కోసం ప్రయత్నం చేసి, ఏనాడు పార్టీ జెండా మోయని,వైసిపి కార్యకర్త కానీ గోపీనాథ్ నియోజకవర్గ వైసిపి అభ్యర్థిగా తనకు తాను ప్రకటించుకోవడం, సంజీవయ్యకు టికెట్ రాదని చెప్పడం సరైన విధానం కాదన్నారు.2024 ఎన్నికల్లో కిలివేటి సంజీవయ్య వైసిపి అభ్యర్థిగా పోటీ చేసి గెలిసి మంత్రి అవుతారన్న ఆశాభావం వ్యక్తం చేశారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసే వారు ఎంతటి వారైనా అధిష్టానం చర్యలు తీసుకుంటుందన్నారు.స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పై దుష్ప్రచారాలు చేయడం తగదన్నారు.తెలుగుదేశం పార్టీ వారు కోట్ల రూపాయలు ఇస్తామని ప్రలోభ పెట్టినప్పటికీ నిజాయితీ, నిబద్ధత గల ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నమ్ముకున్న పార్టీకి ద్రోహం చేయకుండా పార్టీలో కొనసాగుతూ రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిసి ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య రెడ్డి సామాజిక వర్గానికి వ్యతిరేకం అంటూ చేస్తున్న ప్రచారాలు ఆయన ఖండించారు.వాస్తవానికి రెడ్డి సామాజిక వర్గంలోనే వర్గాలు ఉన్నాయని తెలియజేశారు. ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఇచ్చి,పదవులు ఇచ్చారని తెలిపారు.రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే సంజీవయ్య గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. మున్సిపల్ కౌన్సిలర్ దారా రవి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వై నాట్ 175 నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన బస్సుయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు.సీఎం జగన్మోహన్ రెడ్డి పరిపాలన పట్ల ఆకర్షితులైన ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గం లోని నాయుడు పేట, సూళ్లూరుపేటలకు చెందిన కొందరు వైసీపీ నాయకులు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పై వ్యక్తిగత కక్షతో ఆయనకు సీటు రాకూడదూ.. ఇవ్వకూడదుఅంటూ దుష్ప్రచారాలు చేస్తూ ప్రతిపక్షానికి అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు.ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పార్టీలకతీతంగా అర్హత గల ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, అలాంటి ఎమ్మెల్యే పై దుష్ప్రచారాలు మానుకోవాలని సూచించారు.తిరుపతిలో విజయసాయిరెడ్డి నిర్వహించిన సమావేశంలో మనస్పర్ధలు ఉంటే సర్దుకుని పనిచేసి పార్టీని గెలిపించాలనివిజయసాయి రెడ్డి సూచించినట్లు గుర్తు చేశారు.తిరుపతి సమావేశంలో కొందరు నాయకులు మూడోసారి ఎమ్మెల్యేగా కెలివేటి సంజీవయ్య అవసరం లేదని విజయసాయిరెడ్డి దృష్టికి తీసుకువచ్చిన నాయకులు అనేక ఏళ్లుగా అనుభవిస్తున్న పార్టీ పదవులను మరొకరికి ఇవ్వగలరా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య వద్ద లబ్ధి పొందిన కొందరు నాయకులు వారు చేస్తున్న పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు, చట్ట వ్యతిరేక కార్యక్రమాలను ఖండిస్తున్న ఎమ్మెల్యే సంజీవయ్య పై దుష్ప్రచారాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రానున్న ఎన్నికల్లో సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మూడోసారి సూళ్లూరుపేట అభ్యర్థిగా ప్రకటిస్తారని,సంజీవయ్య గెలిచి మంత్రి పదవి చేపడతారని ఆశాభావం వ్యక్తం చేశారు.తాము సంజీవయ్య వెంట నడిచి ఆయన గెలుపు కోసం కృషి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం పట్టణ అధ్యక్షులు కావేరిపాకం భాను ప్రసాద్,యువజన విభాగం నాయకులు కావేరి పాకం అశోక్ కుమార్,గంధవల్లి సిద్దయ్య,దొంతాల రాజశేఖర్ రెడ్డి,కె చందు,భావన్,షేక్ జిలాని,అనపల్లి లక్ష్మయ్య,కుంపటి శీను తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలంక మంత్రితో ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ దంపతులు












**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** శ్రీలంక దేశ రక్షణ శాఖ సహాయ మంత్రి ప్రేమిత బండార తెన్నకోన్ ఈరోజు తిరుమల కు విచ్చేయడంతో ఆయన ను బల్లి కళ్యాణ్ దంపతులు ఘనంగా ఆహ్వానం పలికి శాలువా తో సత్కరించి, పూల బొకే అందజేశారు.శ్రీలంక రక్షణ శాఖ సహాయ మంత్రితో కలిసి కలియుగ శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి టి.టి.డి మెడికల్ అడ్వైసర్ డా.శ్వేత దంపతులు.ఎమ్మెల్సీ దంపతులతో కలిసి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న వారిలో వై.యస్.ఆర్.సి.పి నాయకులు సూరిశెట్టి హరిక్రిష్ణ ,గంగుల సుధీర్ రెడ్డి.తిరుమల శ్రీవారి దర్శనం అనంతరం,తిరుపతిలోని ఎడిఫై ఇంటర్నేషనల్ స్కూల్ ని శ్రీలంక రక్షణ శాఖ సహాయ మంత్రి ప్రమిత బండార తెన్నకోన్,రాష్ట్ర ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి ఎమ్మెల్సీ సతీమణి టిటిడి మెడికల్ అడ్వైజర్ డా.శ్వేతదంపతులుసందర్శించారు.ఎడిఫై ఇంటర్నే షనల్ స్కూల్ డైరెక్టర్ ప్రదీప్ పెనుమాడు, శ్రీలంక సహాయ మంత్రి ని, ఎమ్మెల్సీ దంపతులనుఘనంగాసత్కరించారు.మంత్రి, ఎమ్మెల్సీ పాఠశాల విద్యార్థిని విద్యార్థుల ను ఉద్దేశించి ప్రసంగించారు. వారితో కొంచం సేపు ముచ్చటించారు.ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్, శ్వేత దంపతులతో పాటు వైసీపీ నాయకులు సూరిశెట్టి హరికృష్ణ, గంగుల సుధీర్ రెడ్డి, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న
శనివారం 28 అక్టోబర్ 2023

# అర్హత ఉంటేనే నా బిడ్డని ఎమ్మెల్యేను చేయండి..!



▶▶ టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి

**తిరుపతి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నాలుగేళ్లలో తిరుపతిని ఎంతో అభివృద్ధి చేశామని, వేల కోట్లు ఖర్చు పెట్టి నగరం రూపు రేఖలు మార్చామని, అభివృద్ధిని చూసి వచ్చే ఎన్నికల్లో ఓటు వేయాలని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంచి వాడనిపిస్తేనే తన బిడ్డ అభినయ్‌ని అక్కున చేర్చుకోవాలని కోరారు. తిరుపతిలో ఎంపీ విజయసాయి రెడ్డి నేతృత్వంలో సామాజిక సాధికార యాత్ర జరిగింది. ఈ యాత్ర ఉదయం నుంచి సాయంత్రం వరకు సాగింది. తిరుపతిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ తనకు పుత్ర వాత్సల్యం లేదని తెలిపారు. తనకు బిడ్డలే వద్దను కున్న దశలో చాలా ఆలస్యంగా అభినయ్ పుట్టాడని చెప్పారు. సామాజిక సాధికార బస్సు యాత్రను పాదయాత్రగా మలిచిన రూపశిల్పి విజయ సాయి రెడ్డి అని కరుణాకర్ రెడ్డి కొనియాడారు. ఊహలకు అందని స్థాయిలో పాదయాత్ర విజయ వంతమైందన్నారు. 53 సంవత్సరాలుగా రాజకీయాలు చేస్తున్నానని, నక్సలిజం ఉద్యమ ప్రభావం ఎక్కువతో రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. రాజకీయం అంటే ఆశయమే తప్ప ఆశగా ఏనాడు బతకలేదన్నారు. ఎమర్జెన్సీకాలంలో దేశంలోనే అరెస్టు అయిన అతి చిన్న వయస్కుడిని తానేనని పాత స్మృతులను జనాలకు కరుణాకర్ రెడ్డి తెలియజేశారు. 'రాజకీయ నాయకుల పిల్లలంటే ఎన్నో అవా లక్షణాలు ఉంటాయి, కానీ నా కొడుక్కి అలాంటి అవ లక్షణాలు లేవు. వైఎస్ కుటుంబమే నా శ్వాస, రక్తమని భావించా. ఈ రోజు నా కొడుకుని అలాగే జగనన్నకు అప్పగించా. రాజకీయలంటే మాకు నిచ్చెన కాదు. జగనన్న ఇచ్చిన స్నేహ హస్తం కారణంగానే తిరుపతి అభివృద్ధి సాధ్యమైంది. తిరుపతిలో రోడ్ల నిర్మించి, ఈ రోజు వేలాది ఎకరాల స్థలాన్ని అందుబాటులోకి తెచ్చాం. చేసిన అభివృద్ధి చూసి అర్హత ఉంటే అభినయ్‌ని గెలిపించండి. అర్హత లేకపోతే ఓడించండి. మంచి చేసేవాడని భావిస్తేనే అభినయ్ ని అక్కున చేర్చుకోండి.'అని టీటీడీ చైర్మన్ భూమన కారుణాకరరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# నారా భువనేశ్వరిని కలిసిన తెదేపా సీనియర్ నేత డాక్టర్ మస్తాన్ యాదవ్





తిరుపతి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి శ్రీ నారా భువనేశ్వరి అమ్మ ని నారావారిపల్లి లో వారి నివాసం లో శుక్రవారంమర్యాదపూర్వకంగా వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ కుటుంబ సమేతంగా కలిశారు.

# ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో టీటీడీ ఉద్యోగులు



▶▶ టిటిడి ఉద్యోగులకు ముఖ ఆధారిత హాజరు

▶▶ మొత్తానికి మొదలైంది.. అమల్లోకి వచ్చిన విధానం

▶▶ ఈ విధానం పట్ల టిటిడి ఉద్యోగుల సంతృప్తి

**టీటీడీ ఉద్యోగులకు సంబంధించి సరికొత్త నిర్ణయం తీసుకుంది. ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల తరహాలోనే టీటీడీ ఉద్యోగులకు ముఖ ఆధారిత హాజరు విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. ఇకపై ఉద్యోగులు ఫేషియల్ రికగ్నిషన్ ద్వారా అటెండెన్స్ నమోదు చేయాల్సి ఉంటుంది. అంతేకాదు శనివారం శ్రీవారి ఆలయం మూతపడనుంది. పాక్షిక చంద్రగ్రహణం కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు.**

**తిరుమల ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** టీటీడీ ఉద్యోగులకు ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ సిస్టమ్ (ముఖ ఆధారిత హాజరు) విధానం అమల్లోకి వచ్చింది. టీటీడీ పరిపాలనా భవనంలో ఈవో ఏవీ ధర్మారెడ్డి ప్రారంభించారు. టీటీడీలో 8 వేలకు పైగా రెగ్యులర్ ఉద్యోగులు, 10 వేలకు పైగా కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పని చేస్తున్నారన్నారు. వీరందరికీ ముఖ ఆధారిత హాజరును అమలు చేస్తామని తెలిపారు. దీనివల్ల ఉద్యోగుల్లో క్రమశిక్షణ, పని క్రమశిక్షణ పెరుగుతాయని చెప్పారు. తిరుమల, తిరుపతిలోని టీటీడీ కార్యాలయాలతోపాటు విద్యాసంస్థలు, ఆసుపత్రులు, ఇతర సంస్థల్లో ముఖ ఆధారిత హాజరును అమలు చేస్తామని వెల్లడించారు. ఈ విధానం వల్ల ఉద్యోగులు సంతృప్తి వ్యక్తం చేశారు.



## రక్తదాన శిబిరానికి మిశ్రమ స్పందన

**సత్యవేడు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** పోలీస్ అమరవీరుల సమస్మరణ వారోత్సవాల్లో భాగంగా సత్యవేడు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు పలువురు యువకులు ఈ కార్యక్రమంలో దశలవారీగా రక్తదానం చేయడం జరుగుతోంది. రక్తదానం చేసిన వారికి శివకుమార్ రెడ్డి ప్రత్యేక ప్రశంసా పత్రాలను అందజేశారు.

## శ్రీ సిటీ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన హరిప్రసాద్



**శ్రీ సిటీ ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ఈయన గతంలో సత్యవేడు నియోజకవర్గంలోని వరదయ్యపాలెం ఎస్సైగా కూడా పనిచేశారు.అప్పట్లో మండలంలో విధినిర్వహణలో లా అండ్ ఆర్డర్ ని చక్కగా నిర్వహించినట్లు ఈయనకి వరదయ్యపాలెం మండలంలో మంచి పేరు ఉండడం గమనార్హం.. అదేవిధంగా పలు సామాజిక సేవా కార్యక్రమాలు, పోలీసు శాఖ తరపున చట్టాలపై అవగాహన కార్యక్రమాలు కూడా గతంలో ఈయన చేపట్టి స్థానిక ప్రజల మన్ననలు పొందడం గమనార్హం

## చెన్నై అపోలో లో అబ్దుల్ అజీజ్ కు చికిత్స

### రెండో సారి కిడ్నీ కి వేసిన స్టంట్ ను తొలగించిన వైద్యులు...

**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్ :** నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అనారోగ్య కారణంగా గతంలో చెన్నై అపోలో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందారు. ఇందులో భాగంగా అపోలో వైద్యులు ఆయన కిడ్నీ కి రెండు సార్లు స్టంట్ వేశారు. మూడు నెలల తర్వాత రెండో సారి కిడ్నీ కి వేసిన స్టంట్ ను శుక్రవారం చెన్నై అపోలో ఆసుపత్రి లో వైద్యులు తొలగించి చికిత్స చేశారు. ప్రస్తుతం ఆయన చెన్నై అపోలో ఆసుపత్రి లో కిడ్నీ సంబంధిత చికిత్స పొందుతున్నారు.





ప్రజాప్రశ్న
శనివారం 28 అక్టోబర్ 2023

# పెద్దిరెడ్డి ఆశీస్సులు..కాకాణి కనుసన్నల్లోనే క్వార్ట్జ్ దోపిడీ

- సైదాపురం మండలంలోని వేల కోట్ల విలువైన క్వార్ట్జ్ పై కన్నేసిన కాకాణి అండ్ బ్యాచ్
- చారిత్రక సిద్ధలయ్య కోనను సైతం నామరూపాల్లేకుండా చేస్తున్న వైసీపీ మైనింగ్ మాఫియా
- కోర్టులో ఫైళ్లే దొంగతనం చేసిన మంత్రి కాకాణికి కోర్టుల ఉత్తర్వులంటే లెక్కలేకుండాపోయింది
- క్వార్ట్జ్ రాబడినంతా వెంకటగిరి నియోజకవర్గంలోని పేదలకు పంచాలి.
- మీ బిడ్డ, మీ బిడ్డ అని పదేపదే గొప్పలకు పోయే సీఎం జగన్ రెడ్డి
- ఈ విషయంలో చిత్తశుద్ధి నిరూపించుకోవాలి
- కాకాణి అండ్ బ్యాచ్ కు దోచిపెడతామంటే మాత్రం తెలుగుదేశం పార్టీ చూస్తూ ఊరుకోదు





**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** సైదాపురం మండలంలో క్వార్ట్జ్ మైన్ల పరిశీలిన సందర్భంగా మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, సర్వేపల్లి నియోజకవర్గ పరిశీలకుల దావా పెంచల రావు,రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య తదితరులతో కలికి క్వార్ట్జ్ మైన్లను, నిల్వలను పరిశీలించిన సోమిరెడ్డి ఆనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మైనింగ్ చట్టం సీఎం జగన్ రెడ్డి బూట్ల కింద నలిగిపోతోంది.నాలుగు సంవత్సరాల ఏడు నెలల పాలనలో మైనింగ్ చట్టానికి విలువ లేకుండా చేసేశారు .వైసీపీ అధికారంలోకి రాగానే సిలికా ఖనిజంపై కన్నేశారు. లీజుదారులపై వందల కోట్ల రూపాయల ఫెనాల్టీలు వేసి వారి జుట్టును తమ చేతుల్లోకి తీసుకున్నారు .లీజుదారుల వద్ద టన్ను సిలికాను రూ.150కి బలవంతంగా గుంజుకుని రూ.1485 పైగా ధరకు అమ్ముకుంటున్నారు .చైనాలో అనూహ్యంగా క్వార్ట్జ్ ఖనిజానికి డిమాండ్ పెరిగింది. రూ.3వేలు పలికే టన్ను రూ.30 వేల వరకు చేరింది. ప్రాసెసింగ్ క్వార్ట్జ్ అయితే రూ.60 వేలు వరకు పలుకుతోంది వైఎస్ జగన్ రెడ్డి సీఎం అయిన తర్వాత హెక్టారుకు రూ.25 వేలుగా ఉన్న డెడ్ రెంటును రూ.2.50 లక్షలకు పెంచారు. పెంచిన రెంట్ కట్టలేక సైదాపురం మండలంలో మైనింగ్ లీజులు రెన్యువల్ కాక భారీ ఎత్తున ఖనిజం ఇక్కడ నిలిచిపోయింది.19 మైన్లలో వేల కోట్ల విలువైన క్వార్ట్జ్ ఖనిజం ఉందని అంచనా. అపారంగా ఉన్న ఈ క్వార్ట్జ్ నిల్వలపై వైసీపీ నేతల కన్నుపడిందిమైనింగ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆశీస్సులతో జిల్లా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కనుసన్నల్లో భారీ దోపిడీకి తెరలేపారు .ఈ జిల్లాలో ఇప్పటికే సిలికా, ఇసుక, మట్టి, గ్రావెల్, బూడిద చివరకు కొండలు కూడా లేపేశారు.చివరగాక్వార్ట్జ్.పైకన్నేశారు .తుమ్మలతలుపూరులో ప్రభుత్వ భూమిలో మైనింగ్ చేస్తున్న జయలక్ష్మి మైనింగ్ కంపెనీ లీజు గడువు ముగిసింది. ఆ కంపెనీ లీజును రెన్యూవల్ చేయకుండా తమకు వదిలేయాలని వైసీపీ నేతలు బెదిరిస్తున్నారు. మంత్రి కాకాణి బ్యాచ్ వారిపై ఇస్తారా..చస్తారా అంటూ బెదిరింపుల పర్వానికి దిగింది.ఈ ఒక్క కంపెనీయే కాదు..దశాబ్దాలుగా మైనింగ్ రంగంలో ఉన్న అనేక కంపెనీలది ఇదే పరిస్థితి .జిల్లాలో వైసీపీ నాయకులకు ఆశ అమాంతంగా పెరిగిపోయింది. పేదల అనుభవంలో ఉన్న భూములను కూడా మైనింగ్ కోసం బలవంతంగా లాగేసుకునే ప్రయత్నం చేస్తున్నారు .సైదాపురం మండల పరిధిలో 29 క్వార్ట్జ్ మైనింగ్ లీజులు ఉండగా, చట్టప్రకారం వాటిని రెన్యూవల్ కానీయడం లేదు. క్వార్ట్జ్ విలువ పెరిగింది కాబట్టి వైసీపీ నేతలే దోచుకోవాలంట. లేదంటే లీజుదారులు నష్టానికి మైనింగ్ చేసుకోవాలంట2 వేల ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన సిద్ధలయ్య కోననూ వైపీసీ మైనింగ్ మాఫియా వదిలిపెట్టలేదు .ఆలయానికి 200 మీటర్ల పరిధిలో ఎలాంటి మైనింగ్ చేయవద్దని కోర్టు ఆదేశాలున్నా ఖాతరు చేయకుండా ఏకంగా దేవుడి కొండనే తవ్వేశారు .అక్రమ మైనింగ్ కారణంగా లేస్తున్న దుమ్ము దూళితో కొండపై గిరిప్రదక్షిణ, అన్నప్రసాదాల వితరణకు కూడా ఆపేశారు. చారిత్రక సంపదను కాపాడాలని పురావస్తు శాఖ అధికారులు జిల్లా కలెక్టర్, మైనింగ్ అధికారులను కోరినా ఫలితం లేకుండా పోయింది.ఏకంగా కోర్టులో ఫైళ్లు దొంగతనం చేసిన మంత్రి కాకాణికి కోర్టు ఆదేశాలంటే లెక్కలేకుండా పోయింది. అనుచరులతో ఎడాపెడా మైనింగ్ చేయిస్తూ వందల కోట్లు దోచుకుంటున్నాడు .మొదట ఎంపీలకు కూడా ఈ స్కామ్ భాగస్వామ్యం ఉందని భావించాం. చివరకు తేలిందంటే ఇదంతా కాకాణి అండ్ బ్యాచ్ నిర్వాకమని.వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి ఆయన నియోజకవర్గమైన సైదాపురంలో పర్యటించకూడదంట. ఉదయాన్నే హౌస్ అరెస్ట్ చేశారు. మా ఇళ్ల వద్ద కూడా పోలీసులను మొహరించారు .సైదాపురం మండలం చుట్టూ పోలీసులు పహారా కాస్తున్నారు. చివరకు ఇక్కడకు భోజనాలను అనుమతించకూండా అడ్డున్నారు.బ్రిట%ా



# మాజీ ఎమ్మెల్యే ఆగ్రహం

- సైకో కళ్లలో ఆనందం కోసమే అడ్డుకుంటున్నారు..
- పోలీసులపై మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆగ్రహం
- మాజీ పాశం సునీల్ కుమార్ ఆగ్రహం
- అక్రమ మైనింగ్ కు పోలీసుల అండ దండ..!
- మాజీ ఎమ్మెల్యే గృహ నిర్బంధం..

**సైకో కళ్లలో ఆనందం చూసేందుకు తనను అడ్డుకోవడం దుర్మార్గమని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పోలీసులపైఆగ్రహం వ్యక్తం చేశారు. సైదాపురం మండలంలో క్వార్ట్జ్ అక్రమ తవ్వకాలపై నిజనిర్ధారణ చేసేం దుకు టీడీపీ నేతలు చేపట్టిన చలో సైదా పురం కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు పోలీ సులు యత్నించారు. ఆయన ఇళ్ల వద్ద ఉదయం నుంచే పోలీ సులు భారీగా మోహరించారు. గూడూరు పట్టణంలోని ఆయన నివాసంలో హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. పోలీ సుల వలయాన్ని దాటుకొని ముందు ప్రయత్నించగా పోలీసులు అని ఇవ్వకుండా అడ్డుకున్నారు. ఎమ్మెల్యే పోలీస్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమే అంతిమ విజయం తెలుగుదేశం పార్టీ దానిని ఆయన తెలిపారు.**



**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** నెల్లూరు జిల్లా సైదాపురం మండలంలో జరుగుతున్న మైనింగ్ను పరిశీలిస్తామంటే వైసీపీ నేతలు ఎందుకు భయపడుతున్నారని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ అన్నారు. మైనింగ్లో అక్రమాలు లేకుంటే తమను పోలీసులు ఎందుకు అడుకుంటున్నారని ప్రశ్నించారు. సైదాపురం మండలంలో ప్రజల అక్రమ మైనింగ్ చేస్తూ వేల కోట్ల రూపాయిలు దోచుకుంటున్న వైకాపా నాయకులను వదిలేసి, ప్రజలకు నిజాలు చూపించేందుకు వెళ్తున్న తెదేపా నేతలను గృహ నిర్బంధం చేయడం మంచి పద్ధతి కాదని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ తెలిపారు. ఆయనను నివాసం వద్ద పోలీసులు గృహ నిర్బందం చేయడంపై శుక్రవారం మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వైకాపా నేతల తొత్తులా పోలీసులు వ్యవహరించడం దారుణమని చెప్పారు. ఎలాంటి నోటీసులు లేకుండా తన ఇంటిని పోలీసులు ముట్టడించడం ఏమిటని ప్రశ్నించారు. తెదేపా కార్యకర్తలు శుభకా ర్యాలకు కూడా వెళ్లనీయకుండా అడ్డుకోవడం మంచి ది కాదని చెప్పారు. వైకాపా నియంత పాలనకు త్వరలోనే స్వస్తి పలుకుతారని స్పష్టం చేశారు. నాయకులు నెలబల్లి భాస్కరెడ్డి, బిల్లు చెంచెరా మయ్య, కొండూరు వెంకటేశ్వర్లు, రాజు, ఇస్రాయిల్ చంద్ర కుమార్, రహీమ్ పాల్గొన్నారు.





